


# నగరం నవ్వింది

[illegible]

ప్రాజావైపు దూసుకుపోతున్నది టాక్సీ. డ్రైవరు చేతికున్న వెండి కడియం తళతళ లాడిపోతున్నది. అతని తలపాగా లేత గులాబీరంగులో చూడ ముచ్చటగా వుంది.

ఏయిటు నగరం అమ్మకానికి అలంకరించి పెట్టిన కాగితం పూవులా, వెలవెలబోయిన వేషంలా, ప్లాస్టిక్ జరీలాగా తళుకు మంటున్నది.

ప్లాజాలో 'గాన్ విత్ ది విండ్' ఆడుతున్నది.

'సుందరం, ప్రాక్టెల్‌ప్రాత అద్భుతంగా వుంటుంది. చాలా రోజులనుండీ చూద్దామనుకుంటున్నాను. మళ్ళీ నీవు వుద్యోగంలో చేరితే కష్టం. నువు తప్పకుండా రావాలి.' శ్యామల సుందరాన్ని బలవంతంగా బయలుదేరదీసింది.

హాలులో లైట్లు అప్పటికే ఆరిపోయాయి. ముందు సుందరం ఆ వెనుక పాపా, శ్యామలా కుర్చీలు వెతుక్కున్నారు.

'రమణమూర్తి క్యాంపునుండి తిరిగి రాడు కదా.' స్క్రీన్‌వైపు చూస్తూ మనస్సులోనే అనుకుంది శ్యామల.

'ఇవాళ రాకూడదు.'

మరోసారి అనుకోకుండా వుండలేకపోయింది. ఈమధ్య రమణమూర్తి కళ్ళల్లో విసుగెందుకో పూర్తిగా అర్థం కాకపోయినా చాలావరకు వూహించుకో గలిగింది శ్యామల.

'సుందరానికి ఎలాంటి హాని కలక్కూడదు' గట్టిగా నిశ్చయించుకుంది మనస్సులో.

ఎప్పుడు లైట్లు వెలిగాయో సుందరం ఎప్పుడు బయటికెళ్ళాడో శ్యామల గమనించనేలేదు. కోకోకోలా సీసా చల్లగా చేతికి తగిలినప్పుడు ఆలోచనల్లో నుండి బయట పడింది.

లేచి నిలబడి తీరికగా కోకోకోలా తాగుతున్న పాప చుట్టూ పరికించి చూస్తున్నది.

'అమ్మా, అదుగో చూడూ, డాడీ ఇక్కడే వున్నారు' తల్లిని కుదిపేసింది పాప.

'హుష్, అలా కేక లెయ్యగూడదమ్మా.'

పాపను మందలించిందే కాని శ్యామల చూపులు అప్రయత్నంగానే వెనక్కు తిరిగాయి. రమణమూర్తి నాలుగైదు వరసలకు వెనగ్గా కూర్చుని తనబెంగాలీ స్నేహితుడితో మాట్లాడుతున్నాడు. అతని చూపులు మాత్రం ఇటే వున్నాయి.

'వదినా, అన్నయ్యను ఇక్కడికి పిల్చుకు రానా?'

'వద్దు, వద్దు ఇంటికెళ్ళేటపుడు కలిసి వెళదాం.'

రంగు మారిపోతున్న శ్యామలమొహం చూసి నిశ్శబ్దంగా కూర్చున్నాడు సుందరం.

మళ్ళీ సినీమా చూడాలంటే శ్యామల కెందుకో విసుగ్గా అనిపించింది.

రెండు జేబుల్లోనూ చేతులు పెట్టుకున్న రమణమూర్తి టాక్సీ ఎక్కబోతూ శ్యామలనూ, సుందరాన్నీ తన మిత్రుడికి పరిచయం చేశాడు.

జనపథ్‌లోని రద్దీని దాటుకుంటూ కిమ్మనకుండా గ్రీన్ పార్కువైపు సాగిపోయింది టాక్సీ.

* * *

బి. కామ్. పాసైన సుందరం పొట్టచేత పట్టుకుని దొరికిన వుద్యోగం చేసుకుందామని ఢిల్లీ నగరానికి వచ్చినవాడు. వుత్సాహం పుష్కలంగా వున్నా— లోకజ్ఞానం వోపికరు తక్కువ వున్నవాడు.

ఢిల్లీలో మనుషుల మనస్తత్వం — ఆ వాతావరణం అంతా అతనికి వింతగానూ తమాషాగానూ కనిపించేది.

'వదినా, ఇక్కడ జనం బలే గమ్మత్తయినవాళ్ళు. రోడ్డు ప్రక్కనే పొయ్యిపెట్టి పైపాలిస్తే రొట్టెలు కాల్చి ఇస్తారు. పేవ్

మెంట్‌మీద బల్లపెట్టి బట్టలు ఇస్త్రీ చేసి ఇస్తారు. ఆడవాళ్ళు ఇంట్లో చీర కట్టుకోరు. లంగాతోనే తిరుగుతుంటారు బరువో ఏమో.'

శ్యామల పకాపకా నవ్వేది.

'అప్పుడే ఏం చూశావు? కన్నాట్ ప్లేస్‌లో చూస్తే తెలుస్తుంది. గడ్డాలూ, తలలూ పెంచుకున్న హిప్పీలు కనిపిస్తారు. ఒంటిమీద బట్టలే లేకుండా పుట్టగోచీలు పెట్టుకు తిరిగే అమెరికన్ యోగులుకూడా వుంటారు. ఎర్రకోట మైదానంలో జరిగే వుపన్యాసాలూ అవీ చాలా గమ్మత్తుగా వుంటాయి.'

'అవన్నీ నువ్వు చూస్తే సరా, నాకు మాత్రం చూపించవద్దా వదినా.'

'నేను నీకు చూపించాలా? నువ్వు నాకా?' శ్యామల వుత్సాహంగా నవ్వుతుంటే సుందరం, పాపా శృతి కలిపేవారు.

ఈమాటలన్నీ రమణమూర్తి వచ్చే వరకే. ఆ తర్వాత శ్యామలకూడా మౌన వ్రతం పట్టేది. రెండురోజులు రమణమూర్తితో కలిసి భోజనం చేసిన సుందరం ఆ తర్వాత ఎందుకో అది మానేసి వేరుగా భోజనంచేయటం మొదలెట్టాడు.

రమణమూర్తి కళ్ళల్లో కనిపించే విసుగు అతని కర్థం కాక పోలేదు.

బాల్యంలో పల్లెటూరులో పెరిగిన రమణమూర్తి కొత్తలో సుందరానికి అతన్ని చూస్తుంటే భయం వేసింది. ఆ పల్లెటూళ్లో సుందరం రమణమూర్తిని 'అన్నా' అని పిలిచేవాడు. దూరపు బంధువే అయినా వరసపెట్టి పిలవాలని పెద్దలు హితబోధ చేసేవాళ్ళు. ఇప్పుడు రమణమూర్తిని అలా పొరపాటునకూడా పిలవలేడు సుందరం.

రమణమూర్తి ఇప్పుడు ఢిల్లీలో కాస్త పెద్ద ఆఫీసరే. ఫామిలీ ప్లానింగ్ ఆఫీసులో పని చేస్తున్నాడు. ఇంకా పై మెట్టు ఎక్కటానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. ఠీవిగా నిలబడటం, తనకంటే తక్కువవాళ్ళతో ముక్తసరిగా మాట్లాడటం అలవాటయింది అధికార గర్వం అతని మొహంలో కొట్టొచ్చినట్టు కనిపించేది.

తరచుగా రమణమూర్తి మాటలు ఇంటా బయటా ఒకేరకంగా వుండేవి. నిర్దేశిస్తున్నట్టుగానూ ఆదేశిస్తున్నట్టుగానూ వుండేవి. ఇవతల వాళ్ళు ఏమాత్రం మరో మాట మాట్లాడినా అతనికి భరింపరాని **అసహ్యాన్ని కలిగించేవి.**

# ఓం నమః శివాయ

ఉబ్బనుగానన్న ధర్మిష్ఠిని,
ఉరక లోలలాడ లలిత లజ్జావతిన్
ఉల్లాస లక్షణ లక్ష్మిని,
ఊకింప, శంకింప, నొప్పింప ప్రతాపరుద్రా!

ఊహించితి నీ గుట్టులన్న,
ఊహింపలేనా నీ గూఢ గుణముల్
ఊహితహిత, గ్రహించితి,
ఊహాలో లోలలాడుచుంటి లావణ్యవరేణ్య!!

ఎందుకింత కించపరచితివో,
ఎటుల నాదీక్ష నిర్లక్షించితివో నెరుగన్
ఎట్టకేలకు, కుపితుడై,
ఎప్పుడు దయగల్గునో నీదాసినైయున్ !!

ఏడ్పురాదు, నిద్రలేదు,
ఏడ్చి విలపించి శుష్కించి శిలనై సొపనైతి
ఏమి కారణమో చెప్పు,
ఏనాటి దుష్కృత ఫలమనుభవించుచుంటినో!!

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

'నాకు డిసిప్లిన్ చాలా ఇష్టం. అది ఎవరు తప్పినా భరించలేను. ఇంట్లో వాళ్ళు కానివ్వు ఆఫీసులో వాళ్ళు కానివ్వు, వాళ్ళకు తీవ్రమైన శిక్ష విధిస్తాను. తీగమీద వుండాల్సిన టవల్ తలుపుమీదా, బాత్‌రూములో వుండాల్సిన సోపు వంటింట్లోనూ వుంటే నొప్పుకోను. ఆఫీసులోనూ అంతే. బల్లమీద వుండాల్సిన ఫైలు బీరువాలోనూ, బీరువాలో వుండవలసిన ఫైలు బల్లమీదా వుంటే నేను వొప్పుకోను.

రేపు నువ్వైనా అంతే. స్ట్రిక్ట్‌గా పని చేస్తానంటేనే నీకోసం ప్రయత్నం చేస్తాను.'

రమణమూర్తి సుందరంవైపు తీక్ష్ణంగా చూసి అంటుంటే సుందరం నిశ్శబ్దంగా వుండిపోయేవాడు. వంటింట్లో శ్యామల మనిషి అలికిడే లేనట్టు కూర్చునేది.

ఇంత డిసిప్లిన్ మధ్య నలిగి ఇన్ని రూల్స్ మధ్య పొదిగి జీవితమాధుర్యం కాస్తా ఎగిరిపోయింది. అదెప్పుడు ఎగిరి **పోయిందో వాళ్ళకు తెలియదు కాని దాని** ఫలితాన్ని వాళ్ళు తీవ్రంగా అనుభవిస్తారు.

రమణమూర్తి, శ్యామలా ఇద్దరూ ఆ పరిస్థితిని మార్చుకోవటానికి ప్రయత్నించలేదు. మూగవాళ్ళకుమల్లే వాళ్ళమధ్య మాటలు కరువయ్యాయి.

సరిగ్గా అలాంటి పరిస్థితుల్లో వచ్చాడు సుందరం.

ముందు పాపా, సుందరం స్నేహం చేశారు. వాళ్ళిద్దరూ కావలసినంత హంగామా చేసేవాళ్ళు. మనస్సుకు తాళాలు వేసి బిగించిన శ్యామల కూడా బయటపడి పోయింది. ఇంట్లో మళ్ళీ కల కల నవ్వులు వినిపించాయి. పాప అల్లరి సుధరామృతంలా తోచింది.

ఇన్నాళ్ళా సవతి తల్లిలా కనిపించిన ఢిల్లీనగరం ఇప్పుడు స్వంత తల్లిలా కనిపిస్తున్నది.

రమణమూర్తితో భయంగా బిగుసుకు పోయినట్టు నడిచే శ్యామల తనకన్నా చిన్న **వాడైన సుందరంతో ఫ్రీగా, హాయిగా**

ఢిల్లీ అంతా చూసింది.

కుతుబ్‌మీనార్ మెట్లు ఎక్కుతుంటే అలసటనిపించలేదు. ఎర్రకోట ఎంత చూసినా మళ్ళీ చూడాలనిపించింది. చాందినీచౌక్‌లో బేరసారాలు హుషారుగా చేసింది.

నిజానికి బయట ప్రపంచంలో పురుషుడు


అందమునకు, వర్చస్సునకు

నేషనల్స్

కాశ్మీర్ స్నో

మరియు

టాల్కమ్ పౌడర్

మరియు

లెవండర్

బ్రిలియంటైన్

మరియు

దిల్ ఖుష్ అగరుబత్తి




తయారుచేయువారు:

ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ

(మద్రాస్) మద్రాస్-32


# నగరం కాటేసింది

స్త్రీ కన్నా తేలికగా దూసుకు పోగలడు.

బయటి ప్రపంచంలోని చిక్కులకూ, పేచీలకూ స్త్రీని దూరంగా వుంచి సుగమమైన బాటను వెతికి పెడతాడు పురుషుడు. ఆ అనుభవం స్త్రీకి చాలా హాయిగా తీయగా వుంటుంది.

'వదినా, నీకు స్నేహితులెవరూ లేరా?'

ఒకానొకరోజు సుందరం అలా అడుగుతుంటే శ్యామల ఆశ్చర్యంగా చూసింది.

'ఎందుకు సుందరం అలా అడుగుతున్నావు?'

'నేను వచ్చిన దగ్గరనుండీ చూస్తున్నాను కదా. నీకోసం ఎవరూ రాలేదు. నువ్వూ ఎవరింటికీ వెళ్ళలేదు. ఎందుకని?'

శ్యామల వెంటనే జవాబివ్వలేక పోయింది. కాసేపు ఆలోచించి అన్నది.

'సుందరం, ఒక ప్రశ్నకు జవాబు చెప్పు. స్నేహం ఎలాంటి పరిస్థితులలో నిలుస్తుందంటావు?'

సుందరం ఒక్క నిమిషం ఆలోచించాడు.

'ఇద్దరు వ్యక్తుల మధ్య స్వార్థం లేనపుడు స్నేహం నిలుస్తుందంటారు పెద్దలు.'

'ఔనా? మాకలాంటి స్నేహాలు దొరకవు. మాకన్నా పెద్ద ఆఫీసరయితే మేము అతని కాళ్ళు పట్టుకున్నంత పని చేయాలి. మాకన్నా తక్కువ ఆఫీసరనుకో. అతనితో ఆత్మ సంబంధం పెట్టుకోగూడదు. ఇంకా ఇలాంటి వాతావరణంలో స్నేహం నిలుస్తుందా? వేషానికున్న విలువ స్నేహానికి లేదు. మేమొక సుడిగుండంలో కొట్టుకు పోతుంటే, ఇంకా స్నేహ మెక్కడ?'

శ్యామల నిట్టూర్చింది.

కొద్ది రోజుల్లోనే సుందరం తనక్కావలసిన వుద్యోగపు గొడవల్లో పడిపోయాడు. అప్పుడప్పుడూ సుందరాన్ని తీసుకుని బయటకు వెళ్ళటం కూడా చాలా తగ్గిపోయింది. బయటకు వెళ్ళినప్పుడు రమణాచార్లు కనుబొమలు ముడి పడేవి. ఇద్దరి మధ్యా అప్పుడప్పుడు రగులుతున్న 'కోల్డ్‌వార్' ఇంకాస్త ఎక్కువయింది. అతని కోపాన్ని అర్థం చేసుకున్న శ్యామల సుందరంతో మాట్లాడడం తగ్గించేసింది. మళ్ళీ చాలారోజుల తరువాత ప్లాజాకు తీసుకెళ్ళింది సుందరాన్ని.

* * *

నాలుగైదు రోజుల తరువాత సుందరం ఢిల్లీ స్టేషనులో రిజర్వు చేసుకున్న సీటు కోసం వెతుక్కుంటున్నాడు.

రైల్లో బెడ్డింగు సర్దుకుంటున్న సుందరం తన్నెవరో పిల్చినట్లు వెనక్కి తిరిగి చూశాడు. కిటికీచువ్వలు పట్టుకుని శ్యామల నిలబడి వున్నది. శ్యామసుందరం షాక్ తిన్నట్లు చూశాడు.

'వదినా, నువ్వు రావటం అన్నయ్య చూశాడా? చూడకపోతే త్వరగా వెళ్ళిపో. వెళ్ళు వదినా.'

దేనికీ భయపడని సుందరమేనా ఇలా మాట్లాడేది? శ్యామల ఆశ్చర్యంగా చూసింది.

'నన్ను క్షమించు సుందరం. నీ జీవితం చేతులారా పాడు చేశాను. [illegible] పువ్వులుగా పరుకాయలుగా పెరగవలసిన జీవితాన్ని [illegible] —'

శ్యామల అంత దీనంగా మాట్లాడుతుంటే సుందరానికి గుండెలు పిండేసినట్లయింది. ఎవరు ఆమె మాటలన్నీ పరిహాసంకింద కొట్టి పారేస్తున్నట్లు మాట్లాడాడు.

'పిచ్చిదానివా? నాటకం డైలాగులు అప్పగిస్తున్నావు? ఢిల్లీ చూడాలనిపించింది వచ్చి చూశాను. తిరిగి వెళ్తున్నాను. ఏమిటలా కంటతడి పెడుతున్నావు?'

'సుందరం' శ్యామల గొంతులోనుండి మాట పెగలటంలేదు.

మళ్ళీ సుందరమే మాట్లాడుతున్నాడు.

'పిచ్చి వదినా? ఇందులో అన్నయ్య తప్పేమిటి? బీకాంగాడికి ఢిల్లీలో ఏం వుద్యోగాలు దొరుకుతాయి? అసలు ఢిల్లీ నీళ్ళు నాకు పడవని నాన్నకు చెప్పేస్తాను. నువ్వేం భయపడకు. అంత పెద్ద ఆంధ్రదేశంలో నాకు వుద్యోగం దొరకదా?'

అలా నిర్లక్ష్యంగా కోతలు కోస్తుంటే కన్నీళ్ళతోనే నవ్వింది శ్యామల.

'పాపను పనిమనిషి దగ్గర విడిచి వచ్చావా వదినా? విడిచిపెట్టి వెళుతుందో ఏమో, త్వరగా వెళ్ళు.'

'వెళతాను సుందరం.'

కదలలేక కదులుతున్నది శ్యామల. అనూహ్యమైనదేదో అక్కడ పారేసుకుని పోతున్నట్లు బరువుగా అడుగులు వేస్తున్నది.

శ్యామల అలా నడిచి వెళుతుంటే సుందరానికి చాలా జాలేసింది.

'వదిన మళ్ళీ మూగదై పోతుంది.' తనలో తనే గొణుక్కున్నాడు సుందరం. ●